RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260


ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 278 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ బుధవారం12 జూన్ 2024

# ఏపీ రాజధాని అమరావతి.!

**-విశాఖ, కర్నూల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.**
**-సీఎం చంద్రబాబు కీలక ప్రకటన.**



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 11: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి మాత్రమే ఉంటుందని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారు. విజయవాడలో ఎన్డీఏ పక్ష నేతగా ఎన్నికైన తర్వాత అమరావతి విషయంలో చంద్రబాబు కీలక ప్రకటన చేవారు.పదేళ్ల తర్వాత కూడా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఇవన్నీ గుర్తు చేసుకుంటూ కక్షపూరిత రాజకీయాలు కాకుండా నిర్మాణాత్మక ప్రభుత్వాన్ని నడుపుతామని ప్రకటించారు.మూడు రాజధానులంటూ రాష్ట్ర భవిష్యత్తుతో ఇన్నాళలు ఆటలాడారని, అమరావతి మాత్రమే రాష్ట్రానికి రాజధానిగా ఉంటుందన్నారు. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, ప్రత్యేక నగరంగా ఆధునిక నగరంగా తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు. విశాఖపట్నం జనసేన, బీజేపీ, టీడీపీకి ముఖ్యమని, 2014లో హరిబాబు ఎంపీగా గెలిచారని, 2019లో టీడీపీకి నాలుగు అసెంబ్లీ సీట్లను గెలిపించిన నగరం, ప్రజల్లో గణనీయమైన అభిమానం జనసేనకు ఉందన్నారు.
ఎన్నికల్లో విశాఖపట్నం రాజధాని చేస్తాను, అక్కడే ప్రమాణ స్వీకారం చేస్తామని ప్రచారం చేసినా నువ్వు రావొద్దని ప్రజాతీర్పు ఇచ్చిన నగరం విశాఖ అని అభినందించారుజ తాను విశాఖను మర్చిపోయే సమస్య లేదని, తగిన గుర్తింపు ఇస్తామన్నారు. కర్నూలును కూడా మర్చిపోయేది లేదన్నారు. జ్యూడిషియల్ క్యాపిటల్ చేస్తామని కూడా ఏమి చేయలేదన్నారు. రాయలసీమలో వన్‌సైడ్ ఎన్నికలు జరిగాయని, ఊహించని మెజార్టీని ఇచ్చారన్నారు. ఊహించని మెజార్టీని సీమ ప్రజలు కట్టబెట్టారన్నారు.ఇకపై సిఎం వస్తుంటే చెట్లు కొట్టేయడం, పరదాలు కట్టడంఉండవని, సిఎంగా ఉన్నా సామాన్య వ్యక్తులుగానే మీ దగ్గరకు వస్తామని, హెూదా సేవ కోసం తప్ప పెత్తనం కోసం కాదన్నారు. తాము ప్రయాణించే సమయంలో ఒక సిగ్నల్‌కు మరో సిగ్నల్‌కు మధ్య గ్యాప్ పెట్టుకుని, ఐదు నిమిషాలు ఆలస్యమైనా ప్రజల్ని మాత్రం ఇబ్బంది పెట్టొద్దన్నారు. దాడులు చేసి బాధితులు మీద కేసులు పెట్టే పరిస్థితి ఉండకూడదన్నారు.

మిగతా 2లో

# జగన్ రాజీనామా.. భారతికి పగ్గాలు..?



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 11: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిస్థితి ఇప్పుడు అగమ్య గోచరంగా ఉంది. సిద్ధం సిద్ధం మళ్లీ గెలుస్తాం.. సీఎంగా తన ప్రమాణ స్వీకారం వైజాగ్‌లోనే అని తెగ శపథాలు చేసిన జగన్..ఇప్పుడు 11 మంది ఎమ్మెల్యేలతో ప్రతిపక్ష హెూదాను కూడా కోల్పోయారు. సరే.. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమే. ఈ ఐదేళ్లు ప్రజల తమ నుంచి ఏం కోరుకుంటున్నారో తెలుసుకుని మళ్లీ అధికారంలోకి వద్దాం అని పార్టీ నేతలతో చెప్పారు జగన్. ఇక్కడ మరో విషయం ఏంటంటే.. తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఋఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే ముందుగా ఫోకస్ చేసేది జగన్‌కు సంబంధించిన కేసులపైనే. ఆల్రెడీ ఈ నెలలోనే జగన్ సీబీఐ కేసులకు సంబంధించి మళ్లీ విచారణ మొదలుకానుంది. అక్రమ ఆస్తుల కేసులో బెయిల్ రద్దు కూడా అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఒకవేళ జగన్ జైలుకి వెళ్తే పార్టీ పరిస్థితి ఏంటి అనే చర్చ పార్టీ నేతల్లో ఆల్రెడీ మొదలైపోయింది. గతంలో జగన్ జైలు పాలైనప్పుడు పార్టీని తన కంట్రోల్‌లో పెట్టుకుని నేతల్లో ధైర్యాన్ని నింపుతూ ముందుకు నడిపించింది ఆయన సోదరి వైఎస్ షర్మిళ. మరి ఇప్పుడు జగన్ జైలుకి వెళ్తే పార్టీని మునుపటిలా నడిపేందుకు షర్మిళ కూడా లేదు. తల్లి విజయమ్మ కూడా తన మద్దతు షర్మిళకే అని చెప్పకనే చెప్పారు. మరి పార్టీ పగ్గాలు ఎవరికి వెళ్తాయి అంటే.. కచ్చితంగా జగన్ భార్య భారతి రెడ్డికే ఇవ్వాల్సి వస్తుంది. జగన్ తన ఇంట్లో వారికి కాకుండా పార్టీలోని ఏ సీనియర్ నేతకు పగ్గాలు ఇవ్వాలని చూసినా ఇతర నేతలు ఒప్పుకునే పరిస్థితి లేదు.పోనీ భారతి రెడ్డికి పార్టీ పగ్గాలు ఇవ్వాలంటే ఆమె మాట పార్టీలో వినేవారు తక్కువ మందే ఉన్నారు. ఎమ్మెల్యేగానో ఎంపీగానో గెలిచి భారతి రెడ్డి పార్టీ పగ్గాలు చేపడితే బహుశా ఆమె మాట వినే ఆస్కారం ఉంది. కానీ ఇప్పుడు భారతి ఏ పదవిలో గెలవలన్నా ఉప ఎన్నిక జరగాలి. ఇప్పుడు ఉప ఎన్నిక జరిగే పరిస్థితి లేదు. కాబట్టి జగన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పులివెందులలో ఉప ఎన్నిక జరిగేలా చేసి తన స్థానంలో భారతిని నిలబెట్టి గెలిపించే అవకాశాలు ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి మోడీ అమిషా నడ్డా హాజరు.!



నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడు ప్రమాణానికిఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వేడుకకు సుమారు లక్షమంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు.మంగళవారం ఉదయం 11.27 గంటలకు చంద్రబాబు నాయుడు.. గన్నవరం ఎయిర్ పోర్టుకు సమీపంలోని కేసరపల్లి ఐటీపార్కు వద్ద ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నేడు కూటమి నేతలంతా చంద్రబాబునాయుడిని శాసనసభాపక్షనేతగా ఎన్నుకుంటారు. అనంతరం గవర్నర్ ను కలిసి కేబినెట్ జాబితాను అందజేసి.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరనున్నారు.కాగా.. సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఈ విషయాన్ని పీఎంఓ కార్యాలయం అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు ప్రధాని పర్యటన షెడ్యూల్ ను విడుదల చేసింది. ఉదయం ఢిల్లీ నుంచి స్టార్ట్ అయి.. గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి విజయవాడలోని కేసరపల్లి ఐటీపార్కు వద్ద ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార వేదిక వద్దకు రానున్నారు. సీఎంగా చంద్రబాబు నాయుడి ప్రమాణ స్వీకారంలో పాల్గొని.. ఒడిశాకు బయల్దేరుతారు. మంగళవారం ఉదయం 11.27 గంటలకు చంద్రబాబు నాయుడు.. గన్నవరం ఎయిర్ పోర్టుకు సమీపంలోని కేసరపల్లి ఐటీపార్కు వద్ద ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నేడు కూటమి నేతలంతా చంద్రబాబునాయుడిని శాసనసభాపక్షనేతగా ఎన్నుకుంటారు. అనంతరం గవర్నర్ ను కలిసి కేబినెట్ జాబితాను అందజేసి.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరనున్నారు.కాగా.. సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఈ విషయాన్ని పీఎంఓ కార్యాలయం అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు ప్రధాని పర్యటన షెడ్యూల్ ను విడుదల చేసింది. ఉదయం ఢిల్లీ నుంచి స్టార్ట్ అయి.. గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి విజయవాడలోని కేసరపల్లి ఐటీపార్కు వద్ద ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార వేదిక వద్దకు రానున్నారు. సీఎంగా చంద్రబాబు నాయుడి ప్రమాణ స్వీకారంలో పాల్గొని.. ఒడిశాకు బయల్దేరుతారు. అదేవిధంగా 11వ తేదీ మంగళవారం రాత్రి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మరియు జేపీ నడ్డా అమరావతికి చేరుకొని ఉండవల్లి లోనీ చంద్రబాబు నివాసంలో డిన్నర్ అనంతరం చంద్రబాబుతో భేటీ తర్వాత విజయవాడలోని నో వాటెల్ హెూటల్లో బసచేస్తున్నారు.

# శపధం నెరవేర్చుకున్న చంద్రబాబు..!!



2లో

# జగన్ కు బొమ్మరిల్లు సినిమా చూపిస్తున్న వైసీపీ నేతలు.!



# అన్నగారి కుటుంబంలో అరుదైన సంఘటన..!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 11: దాదాపు 29 సంవత్సరాల తర్వాత.. టీడీపీ వ్యవస్థాపకులు, అన్నగారు ఎన్టీఆర్ కుటుంబంలో అరుదైన ఘట్టం చోటు చేసుకుంది. అప్పట్లో చంద్రబాబుకు మద్దతుగా నిలిచిన కుటుంబం అన్నగారి పెద్దల్లుడు, రచయిత దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఫ్యామిలీ.అప్పట్లో రాజకీయ సమీకరణల నేపథ్యంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేందుకు దగ్గుబాటి సహకరించారు. రాజకీయ సంక్షో భ సమయంలోనే చంద్రబాబును ముఖ్యమంత్రిగా దగ్గుబాటి ప్రతిపాదించారు. దీంతో చంద్రబాబు అప్పట్లో ముఖ్యమంత్రి అయ్యా రు. ఇలా.. అప్పట్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేందుకు దగ్గుబాటి సహకరించారు.తాజాగా ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడుతోంది. దీనికి బీజేపీ, జనసేన పార్టీలు మద్దతుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఏపీ శాసనసభపక్ష నేతగా చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే 29 ఏళ్ల తర్వాత ఓ అరుదైన సన్నివేశం చోటు చేసుకుంది. తొలిసారి చంద్రబాబు సీఎం అయ్యే ముందు ఆయన పేరును తోడళ్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా.. తాజాగా ఆయన భార్య, బీజేపీ ఏపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చంద్రబాబుకు మద్దతు పలికారు. ఎన్డీయే కూటమి పార్టీల తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా తాము చంద్రబాబుపేరును ప్రతిపాదిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.దీంతో 1995 నాటి పరిణామాలను టీడీపీ నేతలు గుర్తు చేసుకుంటున్నారు. అప్పట్లో దగ్గుబాటి చంద్రబాబు పేరును ప్రస్తావించిన తర్వాత.. ప్రభుత్వంలోనూ ఆయన చేరారు. దీంతో ఆయనకు మంత్రి పదవి కూడా దక్కింది. అయితే.. కొన్నాళ్లకే ఆయన చంద్రబాబుతో విభేదించి మంత్రిప దవికి రాజీనామా చేశారు. అయితే.. పార్టీలో కొనసాగారు. 2004కు ముందు అప్పటి కాంగ్రెస్ నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించి దగ్గుబాటి దంపతులను టీడీపీ నుంచి బయటకు తీసుకువచ్చారు. తర్వాత పురందేశ్వరి కేంద్రంలో మంత్రి కావడం తెలిసిందే. రాష్ట్ర విభజన తర్వాత ఆమె బీజేపీలో చేరారు. ప్రస్తుతం ఆమె ఎంపీగా ఉన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## ఆరా మస్తాను జగన్ ను..
# ముంచేశావు కదయ్యా..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 11: వైసీపీ బంపర్‌గా గెలుస్తుందని సర్వే రిపోర్టు ఇచ్చిన ఆరా మస్తాన్ అనే సెఫాలజిస్టు అర్జెంటుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిచి పారిపోతే మంచిది. అలా పారిపోయే ప్రయత్నంలో వుండగా...ఎవరైనా గుర్తుపట్టి, 'మీరు ఆరా మస్తాన్ గారు కదూ?' అని ప్రశ్నిస్తే, కాదు.. కాదు.. నాపేరు... దారినపోయే దానయ్య అనో, పొరుగూరు పుల్లయ్య అనో చెప్పి అక్కడి నుంచి జారుకుంటే ఆరోగ్యానికి మంచిది. ఎందుకంటే, రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఈ ఆరా మస్తాన్ అనేవాడు ఎక్కడ కనిపిస్తాడా.. బుర్ర రాంకీర్తన పాడించాలా అని ఎదురుచూస్తున్నారు. పొరపాటున ఆరా మస్తాన్ ఎవరికైనా దొరికాడంటే ఏ కీలుకు ఆ కీలు ఊడదీసేలా పరిస్థితి వుంది మరి.

2019 ఎన్నికల సందర్భంలో లగడపాటి రాజ్‌గోపాల్ టీడీపీ గెలుస్తుందని సర్వే రిపోర్టు ఇచ్చారు. ఆయన సర్వేలకు వున్న క్రెడిబిలిటీ గురించి తెలిసినవాళ్ళు అలాగే జరుగుతుందని అనుకున్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్ళకి చేతి దురద ఆగక 'టీడీపీ గెలుస్తుంది' అని భారీ సంఖ్యలో బెట్టింగ్ కట్టారు. ఆ తర్వాత టీడీపీ ఓడిపోయింది.

బెట్టింగ్ కట్టిన వేలమంది కట్టుబట్టలతో మిగిలారు. 2024లో కూడా అలాంటి పరిస్థితే ఎదురైంది. కాకపోతే, ఆ పరిస్థితి ఇప్పుడు వైసీపీ వాళ్ళకి ఎదురైంది. పోలింగ్ ముగిసిన తర్వాత వైసీపీలో వున్న బెట్టింగ్ రాయుళ్ళు తమ పార్టీ మీద బెట్టింగ్ కడదామా... వద్దా.. అనే సందిగ్ధంలో వుండగా, జగన్ సార్ ఐప్యాక్ ఆఫీసుకి వెళ్ళి 'వైనాట్ 175' అనేశారు. దాంతో వైసీపీ వర్గాల్లో ఉత్సాహం వచ్చింది. ఇంకా ఏమైనా సపోర్టింగ్ దొరుకుతుందా అని చూస్తున్న సమయంలో ఆరా మస్తాన్ తన అమూల్యమైన సర్వే బయటపెట్టారు.

ఈసారి వైసీపీ ఇరగ్గొట్టేస్తుంది అని ఆయన తన సర్వే వెల్లడించారు. అంతే, అప్పటి వరకు వెనుకా ముందు ఆలోచిస్తూ వున్న వైసీపీ వర్గాలు రెచ్చిపోయి వైసీపీ గెలుస్తుందని బెట్టింగులు పెట్టేశారు. జూన్ 4 తర్వాత పరిస్థితి ఏమైందో అందరికీ తెలిసిందే. 2019లో బెట్టింగులకు దిగినవాళ్ళు కట్టు బట్టలతో అయినా




మిగిలారు..

ఇప్పుడయితే వేలాదిమంది వైసీపీ నాయకులు కట్టుబట్టలు కూడా లేకుండా మిగిలారు. అలాంటివాళ్ళందరూ ఇప్పుడు జగన్ మీద ఎలాగూ ఆగ్రహం వ్యక్తం చేసే సీన్ లేదు కాబట్టి, ఆరా మస్తాన్ మీద ఆగ్రహంగా వున్నారు. ఆదివారం సాయంత్రం తిరువూరు నియోజకవర్గ వైసీపీ నాయకుల ముఖ్య సమావేశం జరిగింది. తిరువూరులో ఓడిపోయిన నల్లగట్ల స్వామిదాసుతోపాటు సమావేశంలో పాల్గొన్న అందరి నోటి వెంట ఇదే లబోదిబో!

మనల్ని ఒకవైపు జగన్ ముంచేస్తే, మరోవైపు ఆరా మస్తాన్ ముంచేశాడు అని! సమావేశం జరిగినంతపూ ఆరా మస్తాన్ నామస్మరణతో ఆ సమావేశం మార్మోగింది. ఇక్కడే కాదు.. ఎక్కడ వైసీపీ నాయకుల సమావేశం జరిగినా, జగన్‌ని గుర్తు చేసుకున్నా చేసుకోకపోయినా, ఆరా మస్తాన్‌ని గుర్తు చేసుకుని, అతన్ని మనసారా తిట్టుకుని శాంతిస్తున్నారు.

## ఏపీ రాజధాని అమరావతి.!

*(మొదటి పేజీ తరువాయి)*

పవన్ సమయస్ఫూర్తిని ఎప్పుడు మర్చిపోలేనన్నారు. జైల్లో ఉన్నపుడు వచ్చి తనను పరామర్శించారని, బయటకు వచ్చి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వకూడదని అంతకు ముందు ప్రకటించినా, టీడీపీతో జనసేన పొత్తు పెట్టుకుంటున్నట్టు జైలు బయట ప్రకటించారన్నారు. బీజేపీ,జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తాయని చెప్పి ఆ ప్రయత్నాలు చిత్తశుద్ధితో చేశారన్నారు. ఆ రోజు నుంచి ఎలాంటి పొరపచ్చాలు లేకుండా కలిసి పనిచేశారన్నారు.

ఓటు బదిలీపై తమకు మొదట్లో అనుమానాలు ఉండేవని, కొవ్వూరులో మూడు పార్టీలు కలిసి ప్రచారం చేశామని, ఆరు జిల్లాల్లో ఇద్దరు కలిసి ప్రచారం చేశామని చెప్పారు. అనంతపురంలో అమిత్ షా ధర్మవరం ప్రచారానికి వచ్చారని చెప్పారు.అందరి సహకారంతో బుధవారం నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నానని, ప్రధాని మోదీ, అమిత్ షా వస్తున్నారని, నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నా, ఈసారి ఉన్న ప్రాధాన్యత వేరన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అమిత్‌షా, మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు చెప్పారు. రాష్ట్రానికి సంపూర్ణంగా సహకరిస్తామని హామీ ఇచ్చారన్నారు.తాను రాగద్వేషాలకు అతీతంగా 45ఏళ్లు రాజ్యాంగబద్ధంగా పనిచేశానని, ప్రజల కోసం కష్టపడటం, అవిశ్రాంతంగా పనిచేయడం, పోరాడటమే తనకు తెలిసిన విషయాలన్నారు. ప్రజలు తమకు అధికారం ఇవ్వలేదని అత్యున్నతమైన బాధ్యత అప్పగించారన్నారు.ని చెప్పారు.రాష్ట్రం పూర్తిగా శిథిలమైపోయింది, దెబ్బతినని వర్గమంటూ లేకుండా పోయారన్నారు. కూలీ పనుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిన వ్యక్తులు, సొంత డబ్బులతో ఓటు వేయడానికి వచ్చారని చెప్పారు. విదేశాల్లో స్థిరపడిన ఎన్నారైలు లక్షలు ఖర్చు పెట్టి వచ్చి ప్రచారం చేశారని చెప్పారు. బాధ్యతతో ఓటర్లు చేసిన కృషిని తెలుగు జాతి గుర్తు పెట్టుకుంటుందన్నారు.

## జగన్ కు బొమ్మరిల్లు సినిమా చూపిస్తున్న వైసీపీ నేతలు.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 11: టాలీవుడ్ లో బొమ్మరిల్లు సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తనకు ఏ మాత్రం ఇష్టం లేకపోయినా తండ్రి చెప్పింది చెప్పినట్లు చేసే కొడుకు%ొ%పాతికేళ్లు వచ్చినా తన కొడుక్కి..ఆ మాటకొస్తే తన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ఏం తెలీదు..తాను చెప్పింది..చేసేదే కరెక్ట్%ొ%.అని భావించే తండ్రి%ొ%చివరకు ఓ దశలో బరస్ట్ అయ్యి..అంతా మీరే చేశారు అంటూ తండ్రిపై తన ఇన్నర్ ఫీలింగ్ ని ఆయన ముందే వెళ్లగక్కే కొడుకు%ొ%ఇలా తండ్రిని గెలిపించేందుకు పాతికేళ్లుగా ఓడిపోతున్నా అని చెప్పే కొడుకు పాత్రలో సిద్ధార్థ్%ొ%తండ్రి పాత్రలో ప్రకాష్ రాజ్ అద్భుతంగా నటించారు.కట్ చేస్తే ఇపుడు ఏపీలో సరిగ్గా వైసీపీ అధినేత జగన్, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎంపీ అభ్యర్థులు, వైసీపీ కీలక నేతల మధ్య బొమ్మరిల్లు సీన్ కనిపిస్తోంది. ఎన్నికల ముందు వరకు సైలెంట్ గా ఉన్న సదరు వైసీపీ నేతలు%ొ%ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత మాత్రం జగన్ పై తమ మనసులో ఉన్న అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు చెప్పేస్తున్నారు.

జగన్ తీసుకున్న కొన్ని నిర్ణయాలతో తాము విభేదించామని, వద్దని వారించినా జగన్ వినకపోవడంతోనే పార్టీ, తాము ఇంత ఘోర పరాభవం మూటగట్టుకున్నామని అంటున్నారు. అంతా జగన్, ఐ ప్యాక్ చేశారని%ొ%వారిని గెలిపించడానికి నోరు మూసుకోవంతో తాము ఓడిపోయామని చెబుతున్నారు. ఇన్నాళ్లూ సైలెంట్ గా ఉండి%ొ%ఇపుడు ఒక్కొక్కరిగా తమ అభిప్రాయాలు పంచుకుంటున్న వైసీపీ నేతల వ్యవహారం ఇపుడు హాట్ టాపిక్ గా మారింది.ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోయిన విషయం తెలిసిందే. తమకు కంచుకోటల వంటి నియోజకవర్గాలను కూడా..వైసీపీ కోల్పోయింది. అంతేకాదు.. ఓటమి ఎరుగని నాయకులు కూడా.. ఈ సారి ఓడిపోయారు. కనీసం ప్రధాన ప్రతిపక్షం హోదా కూడా దక్కించుకునే పరిస్థితి లేకుండా పోయిం ది. వైసీపీ సీనియర్లను కలచి వేస్తున్నారు. ఈ నెల 4న ఫలితాలు వచ్చిన తర్వాత.. ముందు సీఎంవో అధికారులపై కొందరు విమర్శలు చేసినా.. ఇప్పుడు కీలక నేతలు బరిలోకి వచ్చారు.

అసలు విషయాలు చెబుతున్నారు. దేవదాయ శాఖ మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ తాజాగా తన అనుచరగణంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన జగన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ప్రజల్లో గెలిచిన వారిని ఆయన పట్టించుకోలేదు. ప్రజాప్రతినిధులకు వాల్యూ ఇవ్వలేదు. కనీసం కేడర్ బాగోగులు కూడా పట్టించుకోలేదు. ఎక్కడో ఐఐటీ ఖరగ్ పూర్, ఐఐటీ మద్రాస్ నుంచి వచ్చారంటూ.. దరిద్ర గొట్టు ఐప్యాక్ ను నమ్ముకున్నారు. మమ్మల్ని ఐప్యాక్ నిండా ముంచేసింది అని కొట్టు వ్యాఖ్యానించారు.అంతేకాదు.. ఎక్కడా లేని నిరుద్యోగులు అందరూ.. సీఎంవోను ఆక్రమించేశారని చెప్పారు. ప్రజల్లో రూపాయికి పనికిరాని వారి మాటలు విన్నారే తప్ప.. ప్రజల నుంచి గెలిచిన వారిని ఏనాడైనా పట్టించుకున్నారా? అని ప్రశ్నించారు.

ఇక, పాణ్యం మాజీ ఎమ్మెల్యే.. ఓటమి అన్నది తెలియని కాటసాని రాంభూపాల్ రెడ్డి మరింత రెచ్చిపోయారు. జగన్ మొండి తనమే తమకు శాపంగా మారిందని చెప్పారు. ఎన్నికలకు ముందు ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకురావద్దని.. తాము పదే పదే చెప్పామని అన్నారు.అయినా.. తమ మాటను ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కానీ.. సలహాదారులు కానీ.. పట్టించుకోలేదన్నారు. "నా నియోజకవర్గంలో నాకు అనుకూలంగా ఉన్న గ్రామాల్లో కూడా.. ఓటు రాలేదు. నేను పోయి అడిగిన.. ఏ అమ్మా ఎవరికి ఓటేశారని! జగన్‌కు ఓటేస్తే.. మా భూములు లాగేసుకుంటారు.. అందుకే వేయలేదు.. అని చెప్పారు.

# శపథం నెరవేర్చుకున్న చంద్రబాబు..!!

**ఆంధ్ర ప్రగతి అమరావతి, జూన్ 11:** చంద్రబాబు అంటే అది.. ఎక్కడైతే అవమానపడ్డారో.. అక్కడే సగర్వంగా తలెత్తుకు నిలబడ్డారు.. దటీజ్ చంద్రబాబు!' – ఇది రాజధాని రైతుల నోట వినిపిస్తున్న మాట! రాజధాని గ్రామాల్లో ప్రతిధ్వనిస్తున్న మాట! తెలుగుదేశం– జనసేన– బీజేపీ కూటమి కనీవినీ ఎరుగని రీతిలో అనూహ్య విజయం పొందడం పట్ల రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాటి చంద్రబాబు శపథమే రాజధాని నిర్మాణానికి శ్రీరామ రక్ష అయిందని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో తమ తలరాతలు మారబోతు న్నాయని వారు సంబరాలు చేసుకుంటున్నారు.

గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి అన్న కనీస గౌరవం లేకుండా చంద్రబాబును తీవ్ర అవమానంపాలు చేశారు. అసెంబ్లీ సాక్షిగా నిరా? దార నిందారోపణలు చేస్తూ, ఆయన సతీమణిని అవమానించ డంతో ఆయన అసెంబ్లీ నుంచి శోకాతప్తుడై బయటకి వచ్చారు. గుండెలు పగిలే ఆవేదనను అదుపు చేసుకోలేక కన్నీరు కార్చారు. బయటకు వచ్చే ముందు కౌరవ సభగా మారిన అసెంబ్లీని గౌరవ సభగా మార్చి ముఖ్యమంత్రిగా అడుగుపెడతానని శపథంచేశారు. ఆరోజున చంద్ర బాబు కంట కారిన కన్నీరు, ఆయన చేసిన శపథం ప్రజల గుండెలను కదిలించి వేశాయి. ప్రజలంతా ఆయన వెంటే నిలిచారు. ఆయన శపథం నెరవేరేలా చరిత్ర ఎరుగని తీర్పునిచ్చారు. అధికార వైసీపీకి డిపాజిట్లు లేకుండాచేసి తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇలాంటి విజయం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని, పడిన చోటే లేచి తలెత్తుకు నిలిచే తత్వం వల్లే ఆయన ఇవ్వాళ ఇంతటి ఘన విజయాన్ని సాధించారని ప్రజలు చెబుతున్నారు. అవమానాల్ని అధిగమించి ఆత్మస్థైర్యంతో తాను నిలబడడమే కాకుండా, తాను తలపెట్టిన రాజధానిని, తనను నమ్మిన రైతాంగాన్ని కాపాడారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ గెలుపు చంద్రబాబు గెలుపు మాత్రమే కాదని అది రాజధాని రైతుల, రాష్ట్ర ప్రజల గెలుపని అంటున్నారు.

రాజధాని రైతులను వేధించడం, మాజీ ముఖ్యమంత్రి అన్న గౌరవం కూడా లేకుండా చంద్రబాబును అవమానించడం జగన్‌రెడ్డి చేసిన



దిద్దుకోలేని తప్పు. చంద్రబాబును అవమానించడం, ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరిని అల్లరిపాలు చేయాలనుకోవ డమే వైసీపీకి శాపంగా మారింది. ప్రజలు తగిన బుద్ధి చెప్పారు.భువనేశ్వరి శాపం తగిలింది .. కామినేని గోవిందమ్మ ఏనాడు రాజకీయాల జోలికి రాని చంద్రబాబు సతీమణి భువనేశ్వ రిని వైసీపీ ప్రభుత్వం, జగన్ అనుచర గణం అవమానించాలని చూసింది. ఆమె శాపమే వారికి తగిలింది. అందుకే వారికి ప్రతిపక్ష స్థానం కూడా దక్కలేదు.

## మెగాస్టార్ కు చంద్రబాబు ప్రత్యేక ఆహ్వానం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 11: ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా జూన్ 12న నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీతో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి చెందిన ప్రముఖ నాయకులు హాజరు కానున్నారు.అలాగే దేశవ్యాప్తంగా ఎందరో సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకలో సందడి చేయనున్నారు. ముఖ్యంగా స్టేట్ గెస్ట్ గా మెగాస్టార్ చిరంజీవి కి చంద్రబాబు నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది. దీంతో ఈ రోజు సాయంత్రం 5 గంటలకు స్పెషల్ ఫ్లైట్లో విజయవాడకు ప్రయాణం అవుతున్నారు చిరంజీవి. ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం ఎయిర్ పోర్ట్ దగ్గరలోని కేసనపల్లి ఐటి పార్క్ దగ్గర జరగనుంది.



## చంద్రబాబు ప్రమాణస్వీకానికి రజినీకాంత్.

ఆంధ్రప్రదేశ్ అమరావతి జూన్ 11: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగాగా నారా చంద్రబాబు నాయుడు జూన్ 12వ తేదీ ఉదయం 11.27 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

ఈ కార్యక్రమానికి తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా హాజరుకానున్నారు.

ఆయన్ను ప్రత్యేక ఆహ్వానితులుగా రావాలని చంద్రబాబు కోరారు.

మరోవైపు టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి కూడా విశిష్ట అతిథిగా రానున్నారు.



## చంద్రబాబు సీఎం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబునాయుడు నేడు ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా మాజీ మంత్రివర్యులు , నంద్యాల టిడిపి ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , ఎన్ఎండి పర్వీస్ , ఎన్ఎండి ఖలీల్ (బబ్లు) ఆధ్వర్యంలో నంద్యాల టిడిపి కార్యాలయము (ఖలీల్ టాకీస్) నందు సభా ప్రాంగణం కు వెళ్లడానికి బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి నాయకుల నాయకత్వం వర్ధిల్లాలని రాక్షస పాలన అంతమై రాముని పాలన వచ్చిందని ఈ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని నంద్యాల ఎమ్మెల్యేగా గెలిచిన ఎన్ఎండి ఫరూక్ కి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వారి నాయకత్వాన్ని బలపరుస్తూ ఈరోజు గుంటూరుకు బయలుదేరడం జరిగిందని తెలియజేశారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కృషి వల్ల ఎన్డీఏ కూటమి ఘనవిజయం

**-నంద్యాల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు రాచమడుగు చందు ,సుందర్, గురు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ యొక్క త్యాగం కృషి వల్లనే నేడు ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిందనిజనసేన నాయకులు రాచమడుగు చందు ,సుందర్, గురు అన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి నేడు 12 వ తేదీన ఎన్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా మరియు పవన్ కళ్యాణ్ కు కీలక పదవిలో ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించుటకు పవన్ కళ్యాణ్ త్యాగాలు కూడా చేయుటకు సిద్ధపడ్డారు. ఎన్డీఏ కూటమి ఓట్లు చీలకూడదని పట్టుదలతో శ్రమించి ఎన్డీఏ కూటమి విజయానికి ఎంతో శ్రమించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన నాయకులు కార్యకర్తలు అందరూ కూడా పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 2029 ఎన్నికల లోపల పార్టీని మరింత పటిష్టత పరిచి బలోపేతం చేయాలని లక్ష్మన్న పిలుపునిచ్చారు. ఇక నంద్యాల నియోజకవర్గం లో కూడా జనసేన పార్టీని గ్రామ గ్రామాన పార్టీని పటిష్టత పరిచి జనసేన పార్టీని బలోపేతం చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాచమడుగు చందు సుందర్, గురు, దండు మురళి ,తో పాటు జనసేన కార్యకర్తలు గోస్పాడు వెంకీ, సంజీవ రాయుడు, చిన్న, రవి, ఫరుక్, శ్రావణ్, పాల్గొన్నారు.

## ముసలాయచెరువులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**



ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల జూన్ 11:
ప్రపంచ సాహిత్యంలో రామకథకు ఎంతో విశిష్టత ఉన్నదని, ప్రపంచంలో ఎన్నెన్నో దేశాలలో ఆయా భాషలలో రామకథ వ్యాప్తి చెందినదని, అటువంటి రామకథను తెలుసుకుని ఆ మార్గంలో జీవించుటకు ప్రయత్నిస్తే సమాజం శాంతి సుస్థిరతలు ఏర్పడతాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం, ముసలాయచెరువు గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు నాలుగు రోజుల కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు శ్రీమద్రామాయణ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత ప్రచారకులు మద్దయ్య స్వామి ధార్మిక ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు బి.సోమేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు యాళ్ళూరి వెంకట కృష్ణారెడ్డి, నారాయణ రెడ్డి, అర్చకులు కె.సుంకులయ్య, డి.లక్ష్మయ్య, జె.సంజీవుడు, దొడ్డి తిరిపాలు, కె. సుబ్బారెడ్డి, కె.సుదర్శన రెడ్డి, యం.రమేశ్ రెడ్డి, చల్లా చిన్నపుల్లయ్య, కె. సుబ్బరాయుడు, సి.చిన్నయ్య, జె.సుబ్బరాయుడు, జె.రాంపుల్లయ్య, ఈశ్వరయ్య యం.వెంకటేశ్వర రెడ్డి, యం.వెంకటేశ్వర్లు, చల్లా పెద్ద యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులు రామ్ ప్రసాద్ బిస్మిల్ గారి సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 11:
జూన్ 11న భారత స్వాతంత్ర్య సమరయోధుడు రామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతి సందర్భంగా డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ రామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారుఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో



నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.రామ్ ప్రసాద్ బిస్మిల్ 11 జూన్ 1897 న జన్మించారు. భారతీయ విప్లవకారుడు, స్వాతంత్ర సమరయోధుడు, రామ్,ఆగ్యాత్,బిస్మిల్ వంటి కలంపేర్లతో హిందీ,ఉర్దూ భాషల్లో దేశభక్తి కవితలు రాసిన కవి. కానీ ఆయన బిస్మిల్ అన్న పేరుతోనే ప్రఖ్యాతులయ్యారు.స్వామి దయానంద సరస్వతి రాసిన సత్యార్థ్ ప్రకాష్ పుస్తకం స్ఫూర్తినివ్వగా,హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే విప్లవ సంస్థ వ్యవస్థాపక సభ్యుల్లో బిస్మిల్ కూడా ఒకరు. భగత్సింగ్ ఆయనను ఉర్దూ,
హిందీ భాషల్లో గొప్ప కవిగా ప్రశంసించేవారు. కవిత్వ రచనతో పాటుగా ఆయన ఆంగ్లం నుంచి కేథరీన్, బెంగాలీ నుంచి బోల్షెవికోంకీ కర్తూత్ పుస్తకాలను హిందీలోకి అనువదించారు. సర్ఫరోషీకీ తమన్నాతో సహా అనేక స్ఫూర్తిదాయకమైన దేశభక్తి గీతాలు రచించారు. 19 డిసెంబర్ 1927స్వర్గస్తులైనారు. మన మందరం స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు.

## అహోబిలంలోని పోలీస్ పికెట్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ

**-గొడవకు గల కారణాలపై విచారణ.**
**-గ్రామాల్లో గొడవలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరిక.**
**-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి .**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:
నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లోని అహోబిలంలో టోల్గేట్ డబ్బులు కలెక్షన్ విషయంలో టీడీపీ మరియు వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తులు గొడవలు చేసుకున్నారని సమాచారం తెలుసుకున్న వెంటనే నేడు అహోబిలం లో పర్యటించి రెండు వర్గాల వారితో మాట్లాడి గొడవలకు గల కారణాల గురించి విచారణ చేయడం జరిగింది. అనంతరం రెండు వర్గాలకు చెందిన కుటుంబాల వారితో మాట్లాడుతూ.. మీరు ఎలాంటి గొడవలకు విభేదాలకు వెళ్లకూడదని, ఒక్కసారి ఏదైనా జరగకూడనివి జరిగి నష్టపోతే కుటుంబం మొత్తం ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంటుందని, మీకు ఏదైనా సమస్య ఉంటే పోలీస్ వారిని సంప్రదించాలని లేదా నాకైనా సమాచారం అందించండని ,పోలీసు వారు తప్పక న్యాయం చేస్తారని వారికి తెలియజేయడం జరిగింది. అనంతరం అహోబిలంలో ఏర్పాటుచేసిన పోలీసు పికెట్ ను, క్యూ ఆర్టి టీం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి సిబ్బందితో మాట్లాడుతూ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సంతోష్ , ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఆళ్లగడ్డ టౌన్ డిఎస్పి షర్ఫుద్దీన్, ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంత్ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై నరసింహులు గారు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ విజయవంతం

**సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు. -జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 11:
జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ కార్యక్రమాన్ని అత్యంత నైపుణ్య పద్ధతిలో శాంతియుతంగా, విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు అభినందనలు తెలిపారు.
మంగళవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో సార్వత్రిక ఎన్నికలు - 2024 విజయవంత ప్రక్రియపై జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి జిల్లాధికారులు, రిటర్నింగ్ అధికారులు, సంబంధిత సిబ్బందితో సక్సెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలోని తప్పొప్పులు మొదులుకొని కౌంటింగ్ ముగిసేంతవరకు సంబంధిత అధికారులందరి సమిష్టి కృషితోనే ఎన్నికల ప్రక్రియ విజయవంతమైందన్నారు. జిల్లాకు రాగానే శివరాత్రి, ఉగాది ఉత్సవాలు... రాష్ట్ర ముఖ్యమంత్రి బనగానపల్లె పర్యటన వెన్వెంటనే ఎన్నికల నగరాన మొదలైన నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ఎన్నికల విధులను అధికారులకు అప్పగించామన్నారు. అప్పగించిన పనులను అలసిపోకుండా ఎవరి కేడర్లో వారు సమర్థవంతంగా విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా ముగించారన్నారు. ముఖ్యంగా వెన్నెముక లాంటి కలెక్టరేట్ సిబ్బంది, ఎన్నికల విభాగపు సిబ్బంది పూర్వపు అనుభవం లేకపోయినప్పటికీ రాత్రింబవళ్లు విసుగు, విరామం చెందకుండా ఎన్నికల విధులు నిర్వహించారన్నారు. అదే రీతిలో రిటర్నింగ్ అధికారులు, అన్ని టీంల నోడల్ అధికారులు, లైజన్ అధికారులు, మండల తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సాంకేతిక సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎన్నికల విధుల్లో పాల్గొని తమ వంతు పాత్ర పోషించారన్నారు. ఎన్నికలు విధులు అప్పగించేందుకు సిబ్బందిని సమకూర్చడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అధిగమించి విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు సైతం నూతన జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ ముసిందని ఆశ్చర్యచకితులయ్యారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ యంత్రాంగం అవిరళ కృషి చేసిందని ఈ సందర్భంగా పోలీసు అధికారులకు, జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ కృతజ్ఞతాభివందలను తెలిపారు.
జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ మొదటిసారి అయినప్పటికీ అందరి సహకారం, సమిష్టి కృషితో విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. ఏ పని చేయాలనుకున్నామో ఆ పని పట్ల భౌతికంగా, మానసికంగా సిద్ధమైతే సాధ్యమవుతుందని హితవు పలికారు. అడ్మినిస్ట్రేషన్ లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ గత ఫిబ్రవరి మాసం నుండి అధికారులందరూ కొత్త ఎనర్జీతో ఎన్నికల ఒరవడిని సాహసోపేతంగా నిర్వహించారన్నారు. సాధారణ ఎన్నికలు 2024 అనేవి అందరికీ విత్తు లాంటిదని భవిష్యత్తులో జరిగే ఎన్నికలకు ఎక్స్పీరియన్స్ గా ఉపయోగపడుతుందన్నారు. సూక్ష్మ లోపాలు మినహా అధికారులందరూ సరైన టైంలో బాధ్యత తీసుకొని సమిష్టి కృషితో సమర్థవంతంగా ఎన్నికల విధులను నిర్వహించారని కొనియాడారు.
అంతకుముందు జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మజ, ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూరు, బనగానపల్లి, నందికొట్కూరు రిటర్నింగ్ అధికారులు మల్లికార్జున్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుధారాణి, కామేశ్వరరావు, ఎం దాసు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, భూగర్భ గనుల శాఖ ఏడి రామచంద్ర డిపిఓ మంజులవాణి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ జెహారున్నిసా బేగం తదితర జిల్లా అధికారులు ఎన్నికల విధుల్లో ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు గారికి జిల్లా అధికారుల బృందం శాలువా కప్పి ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.

# 2018 సంవత్సరం పంట నష్టపరిహారం నిధులు తక్షణం విడుదల చేయాలి

## -సిపిఐ యం. యల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు గాలి రవిరాజ్ డిమాండ్.

ఆంధ్ర ప్రగతి జూపాడుబంగ్లా జూన్ 11:
జూపాడుబంగ్లా తహసీల్దార్ కార్యాలయం యందు సిపిఐ (యం యల్) లిభరేషన్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజేంద్రప్రసాద్ గారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2018 సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రం కర్నూలు జిల్లా లోని 42 మండలాల్లో విపరీతమైనటువంటి కరువు వచ్చిందని కేంద్ర కరువు పరిశీలన బృందం కరువు మండలాలుగా ప్రకటించి పంట నష్టపరిహారం రైతు అకౌంట్లో జమ చేయు సందర్భంలో 2019 సంవత్సరములో రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు రావడం వలన 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం రావడం వలన వైసీపీ జగన్మోహన్ రెడ్డి ఇది 2018 తెలుగుదేశం ప్రభుత్వం కరువు అని నాకు సంబంధం లేదని నేను వేయను అని రైతుల్ని దగా చేయడం మోసం చేయడం అన్యాయం చేయడం జరిగిందని అందువల్ల 2018లో పంట నష్టపరిహారం విషయంలో ఆంధ్ర రాష్ట్ర కర్నూలు జిల్లా రైతులు నష్టపోవడం జరిగిందని ఇప్పుడు 2024 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం రావడం జరిగి%శీ%దని అందువల్ల నారా చంద్రబాబు నాయుడు స్పందించి తక్షణమే 2018 సంవత్సరము పెండింగ్లో



ఉన్నటువంటి రైతుల పంట నష్టపరిహారం నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని 2023 సంవత్సరానికి సంబంధించిన పంటల బీమా పథకం నిధులను విడుదల చేసి రైతు అకౌంట్లో జమ చేసి రైతులను ఆదుకోవాలని ఈ సంవత్సరం ఖరీఫ్ ప్రారంభమైనందువలన రైతులు విత్తనాల కొరకు ఎరువుల కొరకు మందుల కొరకు పెట్టుబడుల డబ్బులు లేక అనేక ఇబ్బందులు కష్టాలు పడుతున్నారని మరి చంద్రబాబు నాయుడు గారు తక్షణమే స్పందించి రైతులను ఆదుకునే దాని కొరకు 2018 పంట నష్టపరిహారం నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ (యం యల్) లిబరేషన్ పార్టీగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

# ప్రజా నాయకుడికి ప్రత్యేక శుభాకాంక్షలు

## -పల్లె వెంకటసుబ్బయ్య.

### - నంద్యాల శాసనసభ్యునిగా ఎన్నికైన ఎన్ఎండి ఫరూక్ మంత్రి పదవి ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతినంద్యాల జూన్ 11: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 12వ తేదీ ప్రమాణ స్వీకారం చేయబోతున్న అభివృద్ధిప్రధాత నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ అలాగే నంద్యాల శాసన సభ్యునిగా ఎన్నికైన నంద్యాల అభివృద్ధికి కారకుడు ఎన్ఎండి ఫరూక్ కు శుభాకాంక్షలు తెలుపుతూ నిజాయితీపరుడై తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి సేవలు అందించిన ఎన్ఎండి ఫరూక్ కు కీలకమైన మంత్రిపదవి ఇవ్వాలి మనస్పూర్తిగా కోరుకుంటూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ



స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రానికి మంచి రోజు వచ్చాయని సంక్షేమ పథకాలను అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ప్రణాళికతో సంపద సృష్టిస్తూ సూపర్ 6 సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకెళ్తున్నారని నంద్యాల 6వ వార్డు ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య అన్నారు నంద్యాలలో 20 సంవత్సరాల తర్వాత ప్రత్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎన్ఎండి ఫరూక్ గతంలో చేసిన అభివృద్ధిని ప్రజలు విశ్వసించి మళ్లీ పట్టం కట్టారు. నంద్యాలను అసలైన అభివృద్ధి చేస్తారని నమ్మి ఎన్ఎండి ఫరుక్ ను గెలిపించారు అభివృద్ధి అంటే ఏంటో ఇప్పుడు చూపిస్తారని ఆయన అన్నారు ఎన్ఎండి ఫరూక్ కు మంత్రి పదవిని కేటాయించి నంద్యాలకు న్యాయం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని నంద్యాల 6వ వార్డు ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య ప్రత్యేకంగా కోరారు.

# ప్రముఖులను కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి.

**ఆంధ్ర ప్రగతివిజయవాడ జూన్ 11:**
ఆంధ్ర ప్రదేశ్ కూటమి శాసనసభాపక్ష సమావేశం మంగళగిరి ఏ వన్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి ప్రముఖులను కలిసారు. అందులో భాగంగా నంద్యాల ఎమ్మెల్యే ఎన్.ఎం.డి ఫరూక్ ని, చాలా కాలం నుంచి స్నేహపూరితమున్న ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి ని , ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ని,ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి ని, చాలా కాలము నుండి తులసి రెడ్డి కి స్నేహ సంబంధాలు ఉన్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ ని, కమలాపురం ఎమ్మెల్యే పుట్ట కృష్ణ చైతన్య కుమార్ రెడ్డి ని కలవడం జరిగింది. మరియు తులసి రెడ్డి ఆత్మీయ స్నేహితుడు రాయచోటి ఎమ్మెల్యే రాజేంద్రప్రసాద్ రెడ్డిగారిని కలిసి వారు ఇరువురు ఆత్మీయంగా మాట్లాడుకోవడం జరిగింది. అదేవిధంగా చాలామంది ఎమ్మెల్యేలతో కరాచలనం చేశారు. తదనంతరం ఎన్నారై నుంచి వచ్చిన డాక్టర్ గురురాజా తో నంద్యాల నియోజకవర్గానికి సంబంధించిన ఉపాధ్యాయుల సమస్యలు, అదేవిధంగా వారి యొక్క ట్రాన్స్ఫర్స్ ను గురించి ఒక స్పష్టమైన నివేదికను ఆయనకు అందించడం జరిగింది. అధిష్టానానికి ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని తులసి రెడ్డి చెప్పారు.ఆయనతో తులసి రెడ్డి ప్రత్యేకంగా నంద్యాలలో ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పూర్తిస్థాయిలో ఆయన గదిలో చర్చించారు. అనంతరం తులసి రెడ్డి గారు సీనియర్ ఎమ్మెల్యేలను కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో నంద్యాల నుండి ఆయనతోపాటు జువెలరీ వ్యాపారస్తుడు గౌరీనాథ్, పటాన్ జాకీర్, మనోహర్ రెడ్డి, తిరువీధి మణికంఠ,టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు, మరియు ఆత్మీయ స్నేహితులు అనేకమంది పెద్ద సంఖ్యలో నంద్యాల నుండి ఆయనతోపాటు వెళ్లడం జరిగింది.



# నంద్యాల డివైఎఫ్ఐ నూతన పట్టణ కమిటీ ఎన్నిక.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:
నంద్యాల డివైఎఫ్ఐ నూతన పట్టణ కార్యదర్శిగా శివ, నూతన పట్టణ అధ్యక్షుడిగా వంశీ మరియు పట్టణ సహాయ కార్యదర్శులుగా సాయి, సురేష్, మహేష్, సురేషు జావిద్దు, అజవుద్దీన్, అజయ్ లను నూతన ఉపాధ్యక్షులుగా మా భాష, నాగన్న, చిరు, సాయి, హరి మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతన డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్. శివ తెలిపారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ వంశీ మాట్లాడుతూ నూతనంగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం యువతీ యువకులకు నిరుద్యోగులకు ఏవైతే ఇచ్చిన హామీలన్నిటిని నిర్వహించాలని అదేవిధంగా మొదటి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టాలని కోరుతున్నామని అదేవిధంగా నంద్యాల పట్టణంలో ఉన్న వార్డుల సమస్యలు తాగునీటి సమస్యలు మురికి కాలువ సమస్యలు పై దృష్టి సాధించి అధికారుల దృష్టికి తీసుకెళ పరిశీలించడానికి ఈ నూతన కమిటీ పని చేస్తుందని వారు తెలిపారుద

# సిపిఐ (ఎం.ఎల్) ప్రతిఘటన ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ రాధక్క అలియాస్ నిర్మలక్కకు జోహార్లు!

## -సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:**
ప్రముఖ ప్రతిఘటనోద్యమ, విప్లవోద్యమ నాయకురాలు, కామ్రేడ్ రాధక్క అలియాస్ నిర్మల (86) ఈరోజు ఉదయం 9 గంటలకు హైదరాబాదు లో మరణించారు. ఆమె గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆమె కుమార్తె ఇంటి వద్ద ఉంటూ వైద్య చికిత్సను పొందుతున్నారు. ఆమె పార్థీవ దేహం సింగరేణి కాలనీలో కుమార్తె ఇంటి వద్ద ఉన్నది. ఆమె అంత్యక్రియలు 13వ తేదీ గురువారం ఉదయం జరుగుతాయి.ఆరు దశాబ్దాలకు పైగా విప్లవోద్యమంలో సిపిఐ( ఎం.ఎల్) చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పనిచేశారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ఆమె ప్రముఖ పాత్ర వహించారు. కడదాకా పీడిత ప్రజల ఉద్యమంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. సుదీర్ఘకాలం అజ్ఞాతవాసంలో గడిపారు. అతివాద మితవాదాలకి వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాటం చేశారు .విప్లవోద్యమంలో ఆమె వివిధ బాధ్యతలు వహించారు. ఆమె పైన ఈ ప్రభుత్వం అనేక కుట్ర కేసులు బనాయించింది. సాధారణ కార్యకర్త నుండి కేంద్ర కమిటీ సభ్యురాలు వరకు విప్లవోద్యమంలో వివిధ బాధ్యతలు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో గిరిజనుల మధ్య పనిచేశారు. దున్నే వానికే భూమి కొరకు పనిచేశారు. సుదీర్ఘకాలం అజ్ఞాత జీవితం గడిపారు. విప్లవఉద్యమంలో కొంతకాలం జైలు జీవితం కూడా గడిపారు. కామ్రేడ్ రాధక్క మృతికి సిపిఐ( ఎమ్.ఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ వినమ్రంగా జోహార్లు తెలియజేస్తున్నది.

# ఎపి ఇంజనీరింగ్ సెట్ ఫలితాలు విడుదల



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 11 :**
ఆంధ్రప్రదేశ్‌లోని పలు కళాశాలల్లో ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. మే 16 నుంచి 23వరకు ఈఏపీసెట్ నిర్వహించగా.. ఇటీవల ప్రాథమిక కీని విడుదల చేసిన అధికారులు తాజాగా ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.39లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. ఈఏపీసెట్‌లో ఇంటర్ మార్కులకు 25% వెయిటేజీ ఇచ్చి.. వీటి ఆధారంగా ర్యాంకుల్ని ఇచ్చారు. ఇంజినీరింగ్‌కు సంబంధించి 2,58,373 మంది విద్యార్థులు, వ్యవసాయ, ఫార్మసీ విభాగాలకు కలిపి 80, 766 మంది స్టూడెంట్స్ పరీక్షలు రాశారు. ఇంజనీరింగ్ లో 1,95,092 మంది విద్యార్థులు అర్హత సాధించారు. మొత్తం 75.51 % ఉత్తీర్ణత పొందారు. అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ లో 70,352 మంది విద్యార్థులు అర్హత సాధించగా.. 87.11% ఉత్తీర్ణతులయ్యారు. ఇక, ఈ పరీక్షకు హాజరైన అభ్యర్థులు ఒక్క క్లిక్ తో తమ ఫలితాలను **https://cets.apsche.ap.gov.in** వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు అని ఉన్నత విద్యాశాఖ వెల్లడించింది.

## ఇంజనీరింగ్ లో ర్యాంకులు సాధించింది వీరే..

ఫస్ట్ ర్యాంక్, మాకినేని జిష్ణు సాయి
రెండవ ర్యాంకు, మురసాని సాయి యశ్వంత్ రెడ్డి
మూడో ర్యాంకు, భోగలాపల్లి సందీష్
అగ్రికల్చర్‌లో ఫస్ట్ ర్యాంక్, యెల్లు శ్రీశాంత్ రెడ్డి(తెలంగాణ విద్యార్థి)
అగ్రికల్చర్?లో రెండవ ర్యాంక్, పూల దివ్యతేజ
అగ్రికల్చర్?లో మూడవ ర్యాంక్, వడ్లపూడి ముకేష్ చౌదరి